తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం





## తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుని సన్మానం

### రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి ఏప్రిల్ 14 (అక్షర గళం ):** తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా గెలుపొందిన అమరావది లక్ష్మీనారాయణ గుప్తాను మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించాలని అమరావది న్యాయసత్వంలో ఆర్యవైశ్యులంతా ఏకతాటిపై ఉండి ఆర్యవైశ్య మహాసభ ఖ్యాతిని నలుమూలలకు వ్యాప్తి చేయాలని ఆకాంక్షించారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం కల్వకుర్తి సీఐ నాగార్జున



**కల్వకుర్తి ఏప్రిల్ 14 (అక్షర గళం)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని కల్వకుర్తి సీఐ బి నాగార్జున అన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## వృద్ధాశ్రమంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య.



**కల్వకుర్తి,ఏప్రిల్ 14((అక్షరగళం):**కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరు మాళ్ళ వెంకటయ్య, వృద్ధా శ్రమ కోఆర్డినేటర్ బి.పద్మ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లను, దుస్తులను వారు అందజేశారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిద్దామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ సిబ్బంది ,వృద్ధులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం



**యాచారం, అక్షరగళం :-** ప్రజల దహతి తీర్చడం అభినందనీయమని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ బి.సత్యనారాయణ అన్నారు. మండలంలోని కుర్మిద్దలో మంగళవారం రెండో వార్డు సభ్యుడు సముద్రాల ప్రవీణ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములతో కలిసి ప్రారంభించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో యువకులు ముందుండాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆనమోని రవీందర్, వార్డు సభ్యులు గోపాలి కల్పన మహేందర్, దండే సంతోషీనీప్రియా, నందు, మడ్డి సురేష్ తదితరులున్నారు.

## వేపూరు గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కల్వకుర్తి ఏప్రిల్ 14 (అక్షర గళం)** కల్వకుర్తి మండల పరిధిలోని వేపూరు గ్రామంలో మంగళవారం అంబేద్కర్ 135 జయంతి ఉపసర్పంచ్ రసమల్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ఉప సర్పంచ్ కృష్ణయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చాలని ఆయన ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు.అంబేద్కర్ అవమానాలు భరిస్తూ చదువుకోవడం ఆ విద్యతోనే మహనీయుడు అయిండు కనుక మనం కూడా మన యొక్క భావితరాలకు అదే స్ఫూర్తితో పని చేయాలని చూపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజ్ కార్యదర్శి రామకృష్ణ వార్డ్ మెంబర్స్ వెంకటేష్ లక్ష్మయ్య రవీందర్ మరియు యువకులు నాగేందర్ దస్తగిరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తి ప్రాంతాన్ని ఎడారిగా మారుస్తే సహించేది లేదు

- గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల కల్వకుర్తి ఏడాదిగా మారుతుంది
- ప్రాజెక్టును ఆపకపోతే మరో ఉద్యమం
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



**కల్వకుర్తి ఏప్రిల్ 14 (అక్షర గళం):** గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల కల్వకుర్తి ప్రాంత రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఈ ప్రాంతం ఎడారిగా మారే అవకాశం ఉందని వల్ల ఈ రిజర్వాయర్ వల్ల చివరి ఆయకట్టు ప్రాంతమైన కల్వకుర్తికి తీవ్ర అన్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఉద్ధృతంగా నడుస్తున్న 2001 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని మోసపూరిత వాగ్దానాలతో కేవలం 50వేల ఎకరాలకే పరిమితం చేసి ఈ ప్రాంత ప్రజలకు రైతులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు తెలంగాణ ఆవి ర్భావం తర్వాత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో 20 టీఎంసీల నిల్వ సామర్థ్యం గల రిజర్వాయర్లను నిర్మిం చేందుకు సర్వేకు ఆదేశించారని గుర్తు చేశారు దీనికి సంబంధించి దాదాపు 40 రిజర్వాయర్లను నిర్మించేందుకు అణువుగా ఉన్న అప్పటి పాలమూరు రంగారెడ్డి పనులకు అడుగులు పడడం పెద్ద రిజర్వాయర్లు పూర్తి కావడం నీళ్లు వచ్చి రైతుల భూములకు విలువ పెరగడంతో వారికి ఇబ్బందిగా ఉండకూడదు అని రిజర్వాయర్లను వాయిదా వేశారని ఇప్పుడు ప్రాజెక్టుల పేరుట డబ్బులు దండుకోవాలని కాంగ్రెస్ పార్టీ అవినీతికి తెర లేపుతున్నారని అన్నారు ఈ ప్రాజెక్టును వాయిదా వేయాలని దీనిపై ప్రభుత్వం స్పందిం చకుంటే ప్రజా ఉద్యమాలు చేసి అయినా ఇక్కడి రైతాంగాన్ని కాపాడుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు



**కల్వకుర్తి, ఏప్రిల్ 14( (అక్షరగళం):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు, కెవిపిఎస్, యుటిఎఫ్ ఆధ్వర్యంలో.రాజ్యాంగపరిరక్షణ-సవాళ్లు. అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. యుటిఎఫ్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ముందుగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, మరియు పలు ప్రజాసంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సెమినార్లో కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి పరశురాములు ఎంప్లాయిస్ వయసు పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అపార జ్ఞాన జ్యోతి అని జీవిత కాలంలో అనేక డిగ్రీలు పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన చిన్ననాటి నుండి కుల సమస్య వల్ల అనేక అవమానాలు చిత్కారాలు ఎదుర్కొన్నప్పటికీ భారతదేశానికి దిక్సూచిగా రాజ్యాంగం రాసి ఇచ్చే గొప్ప స్థాయికి ఎదిగారని బడుగు బలహీన వర్గాల కోసం కులరహిత సమాజం కోసం మాత్రమే కాకుండా, లింగ వివక్ష,మతసామరస్యం ,సమాన పనికి సమాన వేతనం, స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించారు.కొంతమందికి ఓటు హక్కు కాకుండా భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉండాలని ఓటు హక్కు కల్పించారు.శ్రామిక వర్గ ప్రయోజనాల కోసం తన జీవిత కాలమంతా పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నేటి పాలకవర్గాలు రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం చేపట్టి రాజ్యాంగానే కనుమరుగు చేసే ప్రక్రియకు పూనుకుంటున్నారని అన్నారు.రాజకీయాలకతీతంగా ఉండవలసిన కులోన్మదం, మతోన్మాదం నేటి రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు .రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని అంబేద్కర్ చెప్పినట్టుగా బోధించు సమీకరించు పోరాడు అనే సూక్తిని ఆధారంగా ప్రజలను చైతన్యం చేసి తమ ప్రయోజనాలు కాపాడుకోవడం కోసం పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బాలరాజ్ యూత్ మండల కార్యదర్శి నెహ్రూ ప్రసాద్ బాలుచవాలా కమిటీ కన్వీనర్ చెన్నయ్య వెంకటయ్య వెంకటేశ్వర్లు అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు సుధాకర్, అలివేల ,రేణమ్మ, నారాయణ ,జగన్, కిషోర్, లక్పతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ ఏప్రిల్ 14 (అక్షర గళం)** వెల్దండ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ సంఘం సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞాన శిఖరం, ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నం భూపతిరెడ్డి డిసిసి కార్యదర్శి మోతిలాల్ నాయక్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్ నాయక్ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఈదులపల్లి అనిల్ కుమార్ శశి పాల్ రెడ్డి గుద్దేటి నారాయణ కొయ్యల పుల్లయ్య ఎండి రషీద్ శేఖర్ గుద్దేటి కిష్టాల్ ముదిగొండ రమేష్ మారేపల్లి శ్రీను భరత్ గౌడ్

## రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన ఎస్సై కురుమూర్తి



**వెల్దండ ఏప్రిల్ 13 (అక్షర గళం)** వెల్దండ మండల కేంద్రంలోని రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బాధ్యత ప్రజా ప్రతి నిధులు నాయకులపై ఉందని ఎస్సై కురుమూర్తి వెల్దండ మండల కేంద్రంలోని రోడ్డు భద్రతపై అవగాహన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పలు పార్టీల నాయకులు వాహనాదారు ల తో ప్రతిజ్ఞ చేయించారు ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ రోడ్డు నిబంధనాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెల్ ధరించాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని రోడ్డుపై తమ వాహనాలు డ్రైవింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. హెల్మెట్ సీటు బెల్టు పెట్టుకొని వాహనాలను నడపాలన్నారు. పరిమితికి మించి వేగం నడపడం సరైనది కాదన్నారు. మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వవద్దని సూచించారు. రోడ్లపై ప్రయాణిస్తూ వాహనాలకు సంబంధించిన పత్రాలు వాహనాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వాహనాలకు తప్పని సరిగా ఇన్సూరెన్స్ ఉండాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, ఫోన్లో మాట్లాడుకుంటూ, రాంగ్ రూట్ వాహనాలు నడపవద్దని మద్యం తాగి వాహనాలు నడుపొద్దు అన్నారు ఈ కార్యక్రమంలో మట్ట వెంకటయ్య గౌడ్ రమేష్ గన్యా నాయక్ హరికిషన్ నాయక్ గుద్దేటి కిష్టాల్ ముదిగొండ రమేష్ మట్ట భరత్ గౌడ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

